నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | మంగళవారం 6-7-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 276 | పేజీలు: 4 | వెల: రూ.1/-

హైదరాబాద్‌లో మంత్రి సబితా ఇంటిని ముట్టడించిన విద్యార్థులు

హైదరాబాద్ , జులై 5:శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కరోనా నేపథ్యంలో డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు. విద్యార్థులు పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకోలేదని, వారికి వ్యాక్సిన్లు వేసేవరకు పరీక్షలను వాయిదా వేయాలన్నారు. హైదరాబాద్‌లోని సత్యసాయి నిగమం నుంచి మంత్రి ఇంటి వరకు విద్యార్థులు ర్యాలీగా వెళ్లడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో సబిత జోక్యం చేసుకుని కొందరు విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్రంలో పరీక్షలు నిర్వహించాలని తాము ఇప్పటికే పరీక్షలపై నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలిపారు.

కరోనా వేళ విద్యార్థులు ఎక్కడ కోరితే అక్కడ పరీక్ష కేంద్రాలు ఉండేలా అవకాశం కల్పిస్తామన్నారు. పరీక్షలు వాయిదా వేయాలన్న డిమాండ్‌పై ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోవడం కుదరదని తెలిపారు. ఆ తర్వాత ఆమె ఇంటి నుంచి బయటికి వెళ్లారు. అయినప్పటికీ అక్కడే రోడ్డుపై విద్యార్థులు బైఠాయించి ఆందోళన తెలిపారు. దీంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ : టీఎంసీలో చేరిన అభిజిత్ ముఖర్జీ

కోల్‌కతా, జులై 5: పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమారుడు, మాజీ ఎంపీ అభిజిత్ ముఖర్జీ సోమవారం పాలక తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో చేరారు. టీఎంసీలో చేరిక సందర్భంగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కాగా, కోల్‌కతాలో గత నెలలో టీఎంసీ నేత, దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని అభిజిత్ ముఖర్జీ కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో టీఎంసీ నేతలతో అభిజిత్ పార్టీ మారే విషయంపై సంప్రదింపులు జరుపుతూ వచ్చారు. మరోవైపు ఇటీవల నకిలీ వ్యాక్సినేషన్ స్కామ్‌పై దీదీకి మద్దతుగా అభిజిత్ ట్విట్టర్ వేదికగా తన వాణిని వినిపించారు. కేంద్రంలోని మోదీ సర్కార్‌పై ఈ సందర్భంగా వ్యంగ్యాస్త్రాలు సంధించడంతో అభిజిత్ తృణమూల్ కాంగ్రెసలో చేరతారనే ప్రచారం ఊపందుకుంది.

ఇతర దేశాలకు అందుబాటులో కోవిన్ పోర్టల్: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జులై 5: కోవిడ్‌పై పోరాటంలో టెక్నాలజీ కూడా సహకరించిందని, అదృష్టవశాత్తు సాఫ్ట్‌వేర్‌లో ఎటువంటి అవరోధాలు లేవని, అందుకే కోవిడ్ ట్రేసింగ్, ట్రాకింగ్ యాప్‌ను ఓపెన్ సోర్స్‌గా మార్చినట్లు ప్రధాని మోదీ అన్నారు. ఇతర దేశాలకు కోవిన్ పోర్టల్ సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉంటుందన్నారు. కోవిన్ యాప్‌తో వ్యాక్సినేషన్ ప్రక్రియ సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. కోవిన్ గ్లోబల్ సమావేశంలో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహమ్మారి నుంచి సురక్షితంగా బయటపడేందుకు వ్యాక్సినేషన్ విధానం ఒక్కటే మానవళికి ఆశాకిరణం అన్నారు.

మన దేశంలో ముందు నుంచి వ్యాక్సినేషన్ కోసం డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. అన్ని దేశాల్లోనూ కరోనా వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. గత వందేళ్లలో ఇలాంటి మహమ్మారిని చూడలేదన్నారు. ఏ దేశమైనా, అది ఎంత శక్తివంతమైనదైనా, ఇలాంటి సమస్యను పరిష్కరించం అసాధ్యమన్నారు.

ఆరోగ్య సేతను యాప్ సక్సెస్ అయ్యిందని, 20 కోట్ల మంది ఆ యాప్‌ను వాడుతున్నట్లు ప్రధాని వెల్లడించారు. యావత్ ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా భారతీయ నాగరికత చూస్తుందని, మహమ్మారి వేళ ఈ తత్వాన్ని అందరూ అర్థం చేసుకున్నారని, అందుకే కోవిడ్ వ్యాక్సినేషన్ కోసం రూపొందించిన కోవిన్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌ను ఓపెన్ సోర్స్‌గా చేసినట్లు ప్రధాని తెలిపారు.

ఆదిమ గిరిజన తెగలకు పౌష్టికాహారం : మంత్రి సత్యవతి

హైదరాబాద్ , జులై 5: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అంతరించిపోతున్న గిరిజన తెగలను కాపాడుకోవడం, వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం ప్రభుత్వం పనిచేస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదిమ గిరిజన తెగలకు పౌష్టికాహారం అందించేందుకు 3వ దశ ప్రత్యేక గిరిపోషణ కార్యక్రమాన్ని సోమవారం దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..అంతరించిపోతున్న ఆదిమ గిరిజన తెగల కోసం ప్రత్యేక గిరిపోషణ కార్యక్రమం ప్రారంభించడం ఒక శుభపరిణామం అన్నారు. నేడు 584 గ్రామాల్లో 16,369 మంది ఆదిమ గిరిజన తెగలకు పౌష్టికాహారం అందించేందుకు 8 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నాం. గిరిజన సంక్షేమం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు రెండు నా దగ్గర ఉండడం, ఈ కార్యక్రమం ఈ రెండు శాఖల సహకారంతో నిర్వహించేది కావడం నిజంగా అదృష్టమన్నారు.

ఆర్థికంగా దీనికి నిధులు ఉన్నా..దీనిని అమలు చేసే మహిళా, శిశు సంక్షేమ శాఖ సరిగా చేసినప్పుడే దీని ఫలితాలు గిరిజనులకు అందుతాయన్నారు. ఇందుకోసం వారికి అవసరమైన వసతులన్నీ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

మూడున్నర కోట్లు గిరిజన సంక్షేమం నుంచి ఇస్తే, నాలుగున్నర కోట్ల రూపాయలు మహిళా, శిశు సంక్షేమ శాఖనుంచి ఇస్తూ దీనిని అమలు చేయనున్నామని తెలిపారు.

వీరికి ఇచ్చే పోషకాహారం తయారు చేయడం కోసం గ్యాస్ సిలిండర్లు, ప్రెషర్ కుక్కర్లు, తినడానికి గిన్నెలు, ఇచ్చిన ఆహార పదార్థాలను నిల్వ చేసుకునేందుకు డబ్బాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

గిరిజనులు, మహిళలు, గర్భిణిలు, బాలింతలు, శిశువులకు పోషకాహారంలో తెలంగాణ ఒక రోల్ మోడల్ కావాలన్నది సీఎం కేసీఆర్ ఆలోచన అన్నారు. గర్భిణులకు దేశంలో అత్యంత భద్రతగల ప్రాంతంగా తెలంగాణ ఉందని యునిసెఫ్ ప్రతినిధులు చెప్పడం గర్వకారణమన్నారు.

కొవిడ్ కారణంగా ఆన్ లైన్ విద్యను సరిగా అందని విద్యార్థులకు విద్య అందించాలనే ఉద్దేశంతో 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన గిరిదర్శిని పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు.

గిరిజన పాఠశాలల్లో చదివే దాదాపు 5000 గిరిజన ఆవాసాలకు వీటిని పోస్ట్ ద్వారా పంపించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పుస్తకాలతో పాటు స్టడీ మెటీరియల్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్, క్రేయాన్స్, కలర్ పెన్సిల్స్, లెర్నింగ్ కిట్ కూడా గిరిజన విద్యార్థులకు పోస్ట్ ద్వారా పంపుతున్నామన్నారు.

కార్యక్రమం అనంతరం దామోదర సంజీవయ్య భవన్ లో మంత్రి శ్రీ హరితహారంలో భాగంగా రుద్రాక్ష మొక్కను నాటారు. మంత్రితో పాటు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్, ప్రత్యేక కార్యదర్శి దివ్య, ఉట్నూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ భవేష్ మిశ్రా, గిరిజన శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి, సంయుక్త సంచాలకులు అధికారులు లక్ష్మి, తదితర అధికారులు కళ్యాణ్ రెడ్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉన్నారు.

కృష్ణా జలాల వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్య

హైదరాబాద్ , జులై 5:తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అంతరాష్ట్రాల జల వివాదంపై విచారించే అధికారం సుప్రీంకోర్టుకు గానీ, తమ పరిధిలో లేదని స్పష్టం చేసింది. కృష్ణా జలాల వివాదంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. సోమవారం ఈ పిటిషన్ విచారణ సంధ్యంగా హైకోర్టులో.. ట్రైబ్యునల్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయి కదా అని పేర్కొంది. సెక్షన్ 11 అంతరాష్ట్రాల జల వివాదం ప్రకారం.. ఈ పిటిషన్ అర్హతపై పిటిషనర్‌లను ప్రశ్నించింది. సుప్రీంకోర్టు 2008లో జల వివాదాలపై ఇచ్చిన తీర్పును చదువుకుని మంగళవారం రావాలని వారికి ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

పల్లె ప్రగతితో గ్రామాలకు మహర్దశ

మెదక్, జులై 5:: పల్లెల అభివృద్ధియే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేటలోని సబ్ మార్కెట్ యార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చల్మెడలో పల్లెప్రగతి, హరితహారం కార్యక్రమాలలో భాగంగా పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలకు మాత్రమే కల్యాణలక్ష్మి పథకం వర్తించడంతో బాల్య వివాహాలు తగ్గాయన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసామని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

రైతులు తమ వ్యవసాయ భూముల్లో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను పండించి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. హరిత తెలంగాణయే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్న 6 మొక్కలను ప్రతి ఒక్కరూ తీసుకొని తమ ఇంటి వద్ద నాటుకోవాలన్నారు.

గ్రామాలలో పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు చెత్తను ఎప్పటికప్పుడూ ప్రభుత్వం పంపిణీ చేసిన పంచాయతీ ట్రాక్టర్‌లలో డంపింగ్ యార్డులకు తరలించడంతో పల్లెలు పరిశుభ్రంగా మారుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

స్పీకర్‌పై చేయి చేసుకున్న 12 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై వేటు

మహారాష్ట్ర, జులై 5: మహారాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్‌ను దుర్భాషలాడుతూ చేయి చేసుకున్న 12 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై ఏడాది పాటు సస్పెన్షన్ వేటు వేశారు. సోమవారమే మహారాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. అయితే ఆ గొడవ సమయంలో అసెంబ్లీలోనే ఉన్న ప్రతిపక్ష నేత దేవేంద్ర ఫడ్నవీస్ మాత్రం ఇవన్నీ తప్పుడు ఆరోపణలని కొట్టిపారేశారు. లేని స్టోరీని క్రియేట్ చేశారని? బీజేపీ తరఫున ఎవరూ ఇలాంటి పనికి పాల్పడలేదు అని ఫడ్నవీస్ మీడియాకు చెప్పారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం తాము 12 మంది ఎమ్మెల్యేలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ అసెంబ్లీ సెషన్‌లో బీజేపీ లేవనెత్తబోయే ప్రధాన అంశాల్లో ఇది కూడా ఒకటి. సస్పెండైన ఎమ్మెల్యేలలో సంజయ్ కూటె, ఆశిష్ షేలర్, అభిమన్యు పవార్, గిరీశ్ మహాజన్, అతుల్ భత్కాల్కర్, పరాగ్ అలావ్నీ, హరీష్ పింపాలే, రామ్ సత్పుటే, విజయ్‌కుమార్ రావల్, యోగేశ్ సాగర్, నారాయణ్ కూచె, కీర్తికుమార్ బాంగ్డియా ఉన్నారు.

7న మోదీ క్యాబినెట్ విస్తరణ.. ముగ్గురు మాజీ సీఎంలకు చోటు?!

న్యూఢిల్లీ, జులై 5:ప్రధాని నరేంద్రమోదీ బుధవారం (ఈ నెల 7) నాడు తన క్యాబినెట్‌ను విస్తరించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 11 గంటలకు మోదీ 2.0 ప్రభుత్వంలో తొలిసారి క్యాబినెట్ విస్తరణ కానున్నది. ప్రస్తుతం 28 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.

దీని ప్రకారం 17-22 మంది ఎంపీలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. క్యాబినెట్ విస్తరణపై రెండు రోజులుగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌లతో చర్చలు జరుపుతున్నారు.

క్యాబినెట్ విస్తరణలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్‌తోపాటు బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం లభిస్తుందని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ నుంచి సింధియాకు చోటు

మధ్యప్రదేశ్‌లో తిరిగి బీజేపీ ప్రభుత్వం కొలువు దీరడంలో కీలక భూమిక వహించిన యువనేత జ్యోతిరాదిత్య సింధియా, జబల్పూర్ ఎంపీ రాకేశ్ సింగ్ లకు చోటు దక్కవచ్చు. మరో ఇద్దరు నేతలకు కూడా మధ్యప్రదేశ్ నుంచి చాన్స్ లభిస్తుందని తెలుస్తున్నది.

బీహార్‌లో ఎల్జేపీ నేత పశుపతి కుమార్ పరాస్

బీహార్‌లో లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ) ఎంపీ పశుపతి కుమార్ పరాస్, జేడీయూ నేత ఆర్సీపీ సింగ్‌లు మంత్రులుగా ప్రమాణం చేయొచ్చు. ఈ రాష్ట్రం నుంచే ఇద్దరు లేదా ముగ్గురు నేతలకు చోటు దక్కుతుందని చర్చలు జరుగుతున్నాయి.

యూపీలో మళ్లీ అనుప్రియా పటేల్‌కు చోటు

ఉత్తరప్రదేశ్‌లోని అప్నాదళ్ అధినేత అనుప్రియా పటేల్ పేరు ప్రధానంగా వినిపిస్తున్నది. ఆమె గత నెలలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. ఇక వరుణ్‌గాంధీ, రాంశంకర్ కథేరియా, అనిల్ జైన్, రీటా బహుగుణ జోషి, జాఫర్ ఇస్లాం పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

మహారాష్ట్రలో నలుగురి పేర్లపై ప్రస్తావన

ఇక మహారాష్ట్రలోని బీజేపీ ఎంపీ హీనా గావిట్ కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయనున్నారు. వీరితోపాటు భూపేంద్ర యాదవ్, పూనం మహాజన్, ప్రీతం ముండే పేర్లు ప్రస్తావనలో ఉన్నాయి.

ముగ్గురు మాజీ సీఎంలకూ క్యాబినెట్ బెర్త్

ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ డిప్యూటీ సీఎంనూ మోదీ తన క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది.

ఆ ముగ్గురు మాజీ సీఎంలు వీరే

ఉత్తరాఖండ్ మాజీ సీఎం తీరత్ సింగ్ రావత్, అసోం మాజీ ముఖ్యమంత్రి శర్బానంద సోనోవాల్, మహారాష్ట్ర మాజీ సీఎం నారాయణ్ రాణె కూడా కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు.

బీహార్ ఎక్స్ డిప్యూటీ సీఎం సుశీల్ మోదీ కూడా

ఉత్తరాఖండ్ సీఎంగా తీరత్ సింగ్ రావత్ ఈ నెల మూడో తేదీనే రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక బీహార్ మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోదీ కూడా క్యాబినెట్‌లో బెర్త్ లభించే అవకాశం ఉంది.

లడఖ్ ఎంపీ జామ్యాంగ్ నాంగ్యాల్‌కు చోటు

వీరితోపాటు బీజేపీ ఎంపీలు జామ్యాంగ్ నాంగ్యాల్ (లడఖ్), అజయ్ భట్ లేదా అనిల్ బాలూనీ (ఉత్తరాఖండ్), ప్రతాప్ సిన్హా (కర్ణాటక), జగన్నాథ్ సర్కార్ (పశ్చిమ బెంగాల్), శంతను ఠాకూర్ లేదా నితీష్ ప్రమాణిక్, బ్రిజేంద్ర సింగ్ (హర్యానా) పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి.

పరిగి పట్టణాన్ని సుందరంగా మారుద్దాం

వికారాబాద్, జులై 5: పరిగి పట్టణాన్ని సుందరంగా మారుద్దామని స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణ ప్రగతిలో భాగంగా పరిగిలోని 3, 5, 7, 8 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే ప్రతి వార్డులో రూ.10లక్షలకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. కొత్త కాలనీలలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో ఏఈకి ఎమ్మెల్యే సూచించారు. ప్రతి ఇంటికి మొక్కలు అందజేసి, ఇళ్ల ఆవరణలో నాటే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

రాయలసీమ ఎత్తిపోతలపై ఎన్జీటీలో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్

హైదరాబాద్ , జులై 5: ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రభుత్వం పోరాటాన్ని ఉధృతం చేసింది. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తొలిసారిగా జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఔఉ) చెన్నై ధర్మాసనాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. గతంలో జారీ చేసిన గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం పనులు చేపడుతోందని ధిక్కరణ పిటిషన్‌ను తెలంగాణ సర్కార్ దాఖలు చేసింది. పర్యావరణ శాఖ, జలశక్తి శాఖ, కృష్ణా నది యాజమాన్య బోర్డు నుంచి సరైన అనుమతులు లేకుండానే రాయలసీమ ఎత్తిపోతల పనులను ఏపీ ప్రభుత్వం చేపట్టిందని పిటిషన్‌లో పేర్కొంది. ఈ ఎత్తిపోతల పనులను ఎన్జీటీ బృందం సందర్శించాలని కోరింది. ఎన్జీటీ బృందానికి హెలికాప్టర్, వాహనాలు కూడా సమకూరుస్తామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఏపీ సర్కార్‌పై చర్య తీసుకోకుండా త్రిసభ్య కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడాన్ని తప్పుబట్టింది. ఏపీ ఫిర్యాదులను మాత్రమే చర్చిస్తామనడం సరికాదని తెలంగాణ పేర్కొంది



చరిత్రలో నేటినిజం

ఏపీలో కర్ఫ్యూ వేళల్లో మార్పులు.. సినిమా థియేటర్లకు అనుమతి

అమరావతి, జులై 5:ఏపీలో అమలు చేస్తున్న కర్ఫ్యూ సడలింపుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. తూ.గో., ప.గో. జిల్లాలలో పాజిటివిటీ రేటు 5 శాతం కంటే ఎక్కువ ఉండటంతో ఆయా జిల్లాలలో ఉ.6 గంటల నుంచి రా.7 గంటల వరకు మాత్రమే కర్ఫ్యూ సడలింపులను ప్రభుత్వం ఇచ్చింది. మిగిలిన జిల్లాలలో మాత్రం ఉ.6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సడలింపులకు అనుమతి ఇచ్చింది. దుకాణాలను మాత్రం రాత్రి 9 గంటలకే మూసివేయాలని సూచించింది.

మరోవైపు కరోనా సెకండ్ వేవ్ కారణంగా మూతపడ్డ సినిమా థియేటర్లను ఓపెన్ చేసుకునేందుకు ప్రభుత్వం ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చింది. కానీ సీటుకు సీటు మధ్య దూరం ఉంచాలని సూచించింది. ఈ మేరకు 50 శాతం సీటింగ్‌తో థియేటర్లు నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అటు రెస్టారెంట్లు, జిమ్‌లు, కళ్యాణ మండపాలకు కోవిడ్ ప్రోటోకాల్స్‌తో కూడిన అనుమతి ఇచ్చింది. కోవిడ్ విస్తరణను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుంటూ అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రజలు మాస్కులు తప్పనిసరిగా ధరించి భౌతికదూరం పాటించాలన్నారు.

తాగి నడుపుతున్నారు.. ప్రమాదాలు చేస్తున్నారు..

హైదరాబాద్ , జులై 5:హైదరాబాద్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు భారీగా పెరిగినట్లు సైబరాబాద్ పోలీసులు తెలిపారు. శనివారం పలు కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులుకు ఒకే రోజు ఏకంగా 126మంది పట్టుబడ్డారు. వీరి డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే గత ఆరు నెలల్లో దాదాపు 20 వేల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. వీరి లైసెన్స్‌లు స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. కొవిడ్ కారణంగా కోర్టు విచారణ ఆగిపోయినందున తిరిగి ప్రారంభం కాగానే వీరందర్నీ కోర్టు ముందు హాజరుపరుస్తామని, ఆ లోపు ఎవరైనా వాహనాలను నడిపించి పోలీసులకు చిక్కితే రూ.10 వేలు జరిమానా, 3 నెలల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు తాగి డ్రైవింగ్ చేయడంతోనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీసుల విచారణ తేలింది. లాక్‌డౌన్ సడలింపు అనంతరం రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయాయి. మద్యం మత్తులోనే అధికంగా జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.

తెలంగాణలో కొత్తగా 605 కరోనా కేసులు నమోదు..

హైదరాబాద్ , జులై 5:తెలంగాణలో కొత్తగా 605 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం ఇప్పటి వరకు 6,26,690 కేసులు నమోదయ్యాయి. ఇందులో 6,11,035 మంది కోలుకొని డిశ్చార్జ్ కాగా, 11,964 కేసులు యాక్టీవ్‌గా ఉన్నాయి. ఇక, గడిచిన 24 గంటల్లో కరోనాతో ఏడుగురు మృతి చెందారు. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 3691 కరోనా మరణాలు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో తెలంగాణలో 1088 మంది కోలుకొని డిశ్చార్జ్ అయినట్టు తెలంగాణ ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలియజేసింది. కేసులతో పాటుగా మరణాల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. వేగంగా వ్యాక్సిన్‌ను అందిస్తుండటంతో కేసులు తగ్గుతున్నాయి.

ముఖ్యమంత్రి సభతో ఒరిగిందేమీ లేదు..

– స్థానికంగా లేని శాసనసభ్యులపై చర్యలేవి

–పిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జులై 5: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో వేములవాడ నియోజకవర్గానికి ఏ మాత్రం లాభం చేకూర్చే లేదని పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం మర్రి గడ్డ గ్రామంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో వేములవాడ పట్టణానికి వరాల జల్లులు కురుస్తాయని భావించిన ప్రజలకు మొండి చెయ్యి చూపించారన్నారు, వేములవాడ పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లాగే ఉందన్నారు, 16 మాసాలుగా స్థానికంగా లేని శాసనసభ్యుని పై చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి ఎందుకు వెనుకంజ వేస్తున్నారని అన్నారు, గ్రామాల్లో పనిచేయని సర్పంచులు తొలగిస్తామని చెబుతున్నా ముఖ్యమంత్రి స్థానికంగా లేని శాసనసభ్యులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు, ఇప్పటికైనా స్థానికంగా లేని శాసనసభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచి నేతి కుంట జలపతి, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత పంటి రామస్వామి నాయకులు బొజ్జ మల్లేశం, దేవ స్వామి, కనకరాజు, గొట్టే ప్రభాకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, అంచె రాంరెడ్డి, సంత పూరి బాలు తదితరులు పాల్గొన్నారు,

కోవిడ్ వాక్సిన్ పరీక్షకు పుణె, హైదరాబాద్ లో రెండు సెంట్రల్ డ్రగ్ లాబొరేటరీలను సిద్ధం

హైదరాబాద్ , జులై 5:కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో, కోవిడ్ వ్యాక్సిన్ల మెరుగైన ఉత్పత్తిని పరిశీలిస్తే, వ్యాక్సిన్ల వేగవంతమైన పరీక్ష / ప్రీ-రిలీజ్ ధృవీకరణను సులభతరం చేయడానికి, అదనపు ప్రయోగశాలలను ఏర్పాటు చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం ముందుగానే తీసుకుంది.

ప్రస్తుతం, కసౌలి వద్ద సెంట్రల్ డ్రగ్స్ లాబొరేటరీ (సిడిఎల్) ఉంది, ఇది భారతదేశంలో మానవ ఉపయోగం కోసం ఉద్దేశించిన ఇమ్యునోబయోలాజికల్స్ (వ్యాక్సిన్లు మరియు యాంటిసెరా) పరీక్ష, ముందస్తు విడుదల ధృవీకరణ కోసం జాతీయ నియంత్రణ ప్రయోగశాల.బయోటెక్నాలజీ విభాగం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం తన అటానమస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్స్ నేషనల్ సెంటర్ ఫర్ సెల్ సైన్స్ (ఎన్సిసిఎస్), పూణే, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ, (ఎన్ఐఎబి) హైదరాబాద్ లో సెంట్రల్ డ్రగ్ ప్రయోగశాల (సిడిఎల్), బ్యాచ్ పరీక్ష, టీకాల నాణ్యత నియంత్రణ కోసం నెలకొల్పింది. దీని ప్రకారం పీఎం-కేర్స్ ఫండ్స్ ట్రస్ట్ అందించే నిధుల సహకారంతో, డిబిటి-ఎన్సిసిఎస్, డిబిటి-ఎన్ఐఎబి వద్ద సెంట్రల్ డ్రగ్ ప్రయోగశాలలుగా రెండు కొత్త వ్యాక్సిన్ పరీక్షా సౌకర్యాలు ఏర్పాటు చేసారు.

కోవిడ్-19 మహమ్మారి ప్రబలినప్పటి నుండి బయోటెక్నాలజీ విభాగం టీకా అభివృద్ధి, విశ్లేషణ మరియు పరీక్ష, బయో-బ్యాంకింగ్ మరియు జన్యు పర్యవేక్షణ, ప్రాథమిక పరిశోధనలతో పాటు వివిధ కోవిడ్-19 సంబంధిత కార్యకలాపాలకు దోహదపడుతుంది.

డిబిటి-ఎన్సిసిఎస్, డిబిటి-ఎన్ఐఎబి భారతదేశంలో అంటు వ్యాధి సంబంధిత అనేక అంశాలకు మూలస్థంభాలుగా ఉన్నాయి. మానవ ఆరోగ్యం, వ్యాధికి సంబంధించిన బయోటెక్నాలజీ విస్తరణ అత్యాధునిక పరిశోధనల అభివృద్ధికి దోహదపడ్డాయి.

పూణేలోని ఎన్సిసిఎస్‌లోని సౌకర్యం ఇప్పుడు సెంట్రల్ డ్రగ్స్ లాబొరేటరీగా పరీక్షల కోసం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2021 జూన్ 28 న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నోటిఫై అయింది. హైదరాబాద్‌లోని ఎన్ఐఎబిలో సౌకర్యం త్వరలో అవసరమైన నోటిఫికేషన్‌ను అందుకునే అవకాశం ఉంది.

పీఎం కేర్స్ ఫండ్ ట్రస్ట్ నుండి చాలా తక్కువ వ్యవధిలో ఉదారంగా మద్దతు

ఇవ్వడంతో, రెండు సంస్థలు ఈ ప్రయోజనం కోసం అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేశాయి. ఈ సదుపాయాలు నెలకు సుమారు 60 బ్యాచ్ల టీకాలను పరీక్షించనున్నాయి. దేశంలోని డిమాండ్ ప్రకారం ఇప్పటికే ఉన్న కోవిడ్-19 వ్యాక్సిన్లు, ఇతర కొత్త కోవిడ్-19 టీకాలను పరీక్షించడానికి ఈ సదుపాయాలు ఉన్నాయి. ఇది వ్యాక్సిన్ తయారీ, సరఫరాను వేగవంతం చేయడమే కాకుండా, పూణే, హైదరాబాద్ రెండూ వ్యాక్సిన్ తయారీ కేంద్రాలుగా పరిగణించడంతో అవి లాజిస్టిక్‌గా సౌకర్యవంతంగా ఉంటాయి.

తెలంగాణ అక్రమ ప్రాజెక్టులు ఆపండి: కేంద్రానికి సీఎం జగన్ మరో లేఖ

అమరావతి, జులై 5:తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం మరింత ముదురుతోంది. నీటి అంశంపై ఇరు రాష్ట్రాల నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా? తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకుంటున్నాయి. కృష్ణా ట్రైబ్యునల్ నిబంధనలకు లోబడే శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నామని తెలంగాణ చెబుతుండగా, నీటి వినియోగంపై తెలంగాణ తీరును ఏపీ తప్పుబడుతోంది. రాయలసీమ ఎత్తిపోతలను ఆపాలంటూ తెలంగాణ, తమ వాట కింద హక్కుగా ఉన్న నీటి వాడుకుంటామని ఏపీ.. ఇలా పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ఏపీ జగన్ లేఖలు రాశారు. తాజాగా సోమవారం తెలంగాణ ప్రభుత్వంపై ఫిర్యాదు చేస్తూ కేంద్రమంత్రులు గజేంద్ర షెకావత్, ప్రకాష్ జవదేకర్‌కు లేఖ రాశారు సీఎం జగన్.

తెలంగాణలోని అక్రమ ప్రాజెక్టులను తొలుత సందర్శించాలని, ఆ తర్వాతే రాయలసీమ లిఫ్ట్ సందర్శించాలని లేఖలో సీఎం కోరారు. తెలంగాణ ప్రాజెక్టులను ముందు పరిశీలించేలా కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ని ఆదేశించాలని ఆయన జల్ శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను విజ్ఞప్తి చేశారు. కేఆర్ఎంబీ సూచనలను తెలంగాణ పదేపదే ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. తెలంగాణ వైఖరితో ఆంధ్రప్రదేశ్ తన వాటా జలాలను కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తీరుతో కృష్ణా జలాలు అనవసరంగా సముద్రంలో కలిసి పోతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ప్రయోజనాలు దెబ్బతినేలా తెలంగాణ వ్యవహరిస్తోందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటినిల్వలు ఉండకుండా తెలంగాణ అక్రమంగా నీటిని తోడేస్తోందని ఆరోపించారు. ఈ నెల 1 నుంచి ఇప్పటి వరకు 19 టీఎంసీల నీటిని వినియోగించుకుందన్నారు. 796 అడుగుల నీటిమట్టం నుంచి తెలంగాణ నీటిని తోడేస్తోందని సీఎం లేఖలో పేర్కొన్నారు.

శ్రీశైలంలో 854 అడుగుల నీరు లేకుంటే కరువు ప్రాంతమైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు అందించే అవకాశం లేదని వివరించారు. పాలమూరు రంగారెడ్డి, దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను 800 అడుగుల వద్ద పర్యావరణ అనుమతి లేకుండా తెలంగాణ నిర్మిస్తోందని తెలిపారు. ఈ అక్రమ ప్రాజెక్టు వల్ల శ్రీశైలంలో 854 అడుగుల నీరు ఉండే అవకాశాలు లేవని సీఎం జగన్ లేఖలో పేర్కొన్నారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు పర్యావరణ అనుమతి ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రకాష్ జవదేకర్‌కు రాసిన లేఖలో సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా కృష్ణా ప్రాజెక్టుల్లో తెలంగాణ విద్యుదుత్పత్తి చేస్తోందని ఆరోపించారు. జూన్ 1 నుంచి విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. నాగార్జునసాగర్, కృష్ణా డెల్టా పరిధిలో ఇరిగేషన్ అవసరాలు లేకుండా తెలంగాణ నీటిని వినియోగిస్తోందని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కోసమే ఇప్పటి వరకు 19 టీఎంసీల నీటిని వినియోగించిందని, ప్రాజెక్ట్ లో 854 అడుగులకు చేరితే గానీ పోతిరెడ్డిపాడుకు నీటిని తీసుకునే అవకాశం లేదని లేఖలో సీఎం జగన్ వివరించారు. ఇదిలా ఉంటే.. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ అక్రమ ప్రాజెక్టేని, ఈ నెల 9న నిర్వహించబోయే కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశాన్ని రద్దు చేయాలని, ఈ నెల 20 తర్వాత పూర్తి స్థాయి బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కోరింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తులపై కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

శివసేన, బీజేపీ మళ్లీ కలిసే అవకాశం ఉందా?

న్యూఢిల్లీ, జులై 5:మహారాష్ట్రలో మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకునేందుకు బీజేపీ పావులు కదుపుతుందా? ప్రస్తుతం కొనసాగుతున్న సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు వ్యూహాలు రచిస్తుందా? బీజేపీ-శివసేన మళ్లీ కలిసే అవకాశం ఉందా ? అనే చర్చలు జరుగుతున్న వేళ్ల.. మాజీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి రేపుతున్నాయి.

పాత మిత్రులైన బీజేపీ, శివసేనల మధ్య వైరం కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన ఈ రెండు పార్టీలూ.. అధికారాన్ని చేపట్టేందుకు వైరి వర్గాలుగా మారిపోయాయి. దీంతో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి శివసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి రెండు పార్టీల నేతల మధ్య వచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. శివసేనపై అవకాశం దొరికినప్పుడల్లా బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కూడా అనేక సందర్భాల్లో శివసేనను విమర్శించారు. తాజాగా శివసేన ఎప్పటికీ తమ శత్రువు కాదని ఫడ్నవీస్ చేసిన కీలక వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమైయ్యాయి.శివసేన తమకు ఎప్పుడూ శత్రువు కాదని ఫడ్నవిస్ అన్నారు. మాజీ మిత్రులైన బీజేపీ, శివసేన మళ్లీ కలిసే అవకాశం ఉందా? అంటూ మీడియా అడిగిన ప్రశ్నకు బదులుగా ఆయన ఈ సమాధానం ఇచ్చారు. శివసేన తమకు మిత్రుడేనని ఆయన చెప్పారు. అయితే ఎవరి పైన అయితే గతంలో కలిసి పోరాడామో? ఇప్పుడు వారితోనే కలిసి శివసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. రాజకీయాల్లో ఏదీ స్థిరంగా ఉండదని? పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయని చెప్పారు.మరోవైపు ఎన్సీపీకి చెందిన నేతలపై కేంద్ర సంస్థలు చర్యలు తీసుకున్న నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌పై ఈడీ, సీబీఐ కేసులు నమోదుచేయడం బీజేపీ ప్రయత్నాల్లో భాగమేనని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విపక్షాలను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని శివసేన, ఎన్సీపీ ఆరోపించాయి. మహారాష్ట్రలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని మండిపడ్డాయి. సంకీర్ణ ప్రభుత్వంలో చీలికలు రాబోతున్నాయనే ప్రచారం కూడా మొదలైంది. ఇటీవల ఎన్సీపీ అధినేత శరద్ పవార్, ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే మధ్య కీలక భేటీ జరిగింది. గత నెలలో ఢిల్లీకి వెళ్లిన సీఎం ఉద్ధవ్.. ప్రధాని నరేంద్ర మోదీతో ఏకాంతంగా భేటీ కావడం పలు ఊహాగానాలకు తెరలేచింది. అయితే, ఇది రాజకీయ సమావేశం కాదని శివసేన వివరణ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఫడ్నవిస్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

పాదయాత్ర ఫార్ములా వర్క్ ఔట్ అయ్యేనా?

హైదరాబాద్ , జులై 5:తెలుగునాట పాదయాత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పాదయాత్ర రాజకీయాల్లో విజయానికి దగ్గరి దారిగా ఉంటూ వచ్చింది. ఈ పాదయాత్రతో చరిత్రలు సృష్టించి అధికారం చేపట్టారు. పాదయాత్ర చేస్తే అధికారం దక్కుతుందనే పాత సెంటిమెంట్ స్ట్రాటజీ.. తెలంగాణలోని విపక్ష నేతలను తెగ ఊరిస్తోంది. తెలంగాణలో పాగా వేయాలని బీజేపీ.. ఈ సారైనా అధికారాన్ని చేపట్టాలనే లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీలు.. పాదయాత్రనే తమ విజయానికి తొలి మెట్టుగా భావిస్తున్నాయి. అయితే ఈసారి ఆ సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

తెగులునాట గత అనుభవాలను పరిశీలిస్తే.. ప్రతిపక్ష నేత ఒక్కరే పాదయాత్రలు చేస్తూ వచ్చారు. అధికారాన్ని దక్కించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాడు వైఎస్ పాదయాత్రతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి 2004లో అధికారంలోకి వచ్చారు. అనంతరం 2014 ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబు కూడా దానినే ఫాలో అయ్యారు. విభజన తర్వాత ఏపీలో వైఎస్ జగన్.. ఇలా ఒక్కరొక్కరే పాదయాత్రలు చేసుకుంటూ వచ్చారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలిగారు. 2019 ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు వచ్చాయంటే అందుకు వైఎస్ జగన్ చేసిన పాదయాత్రనే కారణం. అయితే, తెలంగాణలో ఇప్పుడు అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొనేలా ఉంది. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన రాష్ట్ర అధ్యక్షుడు పాదయాత్రలకు సిద్ధమవుతుండడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెంచుతోంది.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఇప్పటికే పాదయాత్రకు సంబంధించిన కసరత్తు చేస్తున్నారు. ఆగస్ట్ 9 నుంచి ఆయన మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం నుంచి మొదలైయ్యే పాదయాత్ర హుజురాబాద్ వరకు కొనసాగనుంది. ఇందుకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను కూడా కాషాయ దళం సిద్ధం చేస్తోంది. ఇక, టీ.పీసీసీ కొత్త అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా త్వరలో పాదయాత్ర చేస్తానని ఇటీవల ప్రకటించారు. అయితే ఎప్పుడు, ఎలా అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. అయితే, రేవంత్ రెడ్డి ఇప్పటికే చిన్నపాటి పాదయాత్ర చేశారు. రైతులకు మద్దతుగా అచ్చంపేట నుంచి హైదరాబాద్ వరకు ఆయన పాదయాత్ర చేశారు. దానికి అనూహ్యమైన స్పందన వచ్చింది. దీంతో ఆయన మరింత ఉత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని భావిస్తున్నారు.ఇక తెలంగాణలో రాజన్న రాజం తెస్తానంటూ పాలిటిక్స్ లోకి దిగిన వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్న జగన్ కోసం పాదయాత్ర చేసిన అనుభవం ఆమెకు ఉంది. అయితే, ఈసారి ఆమె సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. పార్టీ పేరును జులై 8న ప్రకటించబోతున్నారు. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ శిష్య బృందంలోని సభ్యురాలిని ఆమె వ్యూహకర్తగా ఏర్పాటు చేసుకోవడం ఆసక్తిగా మారింది. గతంలో పీకే వ్యూహాలతో ఏపీలో వైఎస్ జగన్ పార్టీ 151 సీట్లు గెలిచింది. ఇప్పుడు షర్మిలకు ఆ టీమ్ వర్క్ చేయడంతో ఆసక్తి నెలకొంది. పీకే టీమ్ సూచన మేరకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పాదయాత్ర చేయాలని షర్మిల భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. తన తండ్రి వైఎస్ఆర్ పాదయాత్ర మొదలు పెట్టిన చేవెళ్ల నుంచే షర్మిల కూడా పాదయాత్ర మొదలు పెట్టే అవకాశం ఉంది.అయితే, ఇంత మంది నేతలు పాదయాత్రకు సిద్ధం కావడంతో.. పాత ఫార్ములా పనిచేస్తుందా ? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు విపక్షాల మధ్యే చీలిపోతే? అది అధికార పార్టీకే లాభాన్ని చేకూర్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్ల సమయం ఉంది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో అన్ని గ్రామాలను కవర్ చేస్తూ పాదయాత్ర చేయాలంటే కనీసం 8-10 నెలల సమయం పడుతుంది.

అధికారుల తీరుపై కేసీఆర్ అసహనం.. రిబ్బన్‌ను పీకి పడేసిన సీఎం!

రాజన్న సిరిసిల్ల, జులై 4: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పర్యటనలో అధికారుల తీరుపై సీఎం కేసీఆర్ తీవ్ర అసహనానికి గురయ్యారు. ఆదివారం మంత్రి కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల శంకుస్థాపన, గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న కేసీఆర్? ఓ ఇంటి గృహ ప్రవేశానికి రెడీ అయ్యారు. వేదమంత్రాల మధ్య దంపతులతో సహా కొత్త ఇంట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమయ్యారు. అయితే రిబ్బన్ కట్ చేద్దామనుకునే సరికి కత్తెర లేకుండా పోయింది. అందరూ 'కత్తెర? కత్తెర..' అంటూ అటూ ఇటూ చూడ్డం మొదలు పెట్టారు. దీంతో కేసీఆర్ ఆగ్రహానికి గురయ్యారు. వెంటనే తనే చేత్తే రిబ్బన్‌ను పీకి పడేశారు. అనంతరం దంపతులతో కలిసి కొత్త ఇంట్లోకి అడుగుపెట్టారు. ఈ పరిణామంతో అధికారులు షాకయ్యారు.

కాంగ్రెస్ ట్రబుల్ షూటర్‌ను కలిసి రేవంత్..

న్యూఢిల్లీ, జులై 5:తెలంగాణ పీసీసీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన రేవంత్‌రెడ్డి వరుసగా పార్టీలోని సీనియర్లతో భేటీలు అవుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులనే కాకుండా జాతీయ స్థాయిలో ఉన్న కీలక నాయకులను కలిసే పనిలో పడ్డారు.

ఈ క్రమంలో ఈ రోజు ఆయన కర్ణాటకకు వెళ్లిన రేవంత్ కు బెంగళూరు విమానాశ్రయంలో ఆయనకు అక్కడి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. కర్ణాటక రాజకీయాల్లో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డీకే శివకుమార్‌ను రేవంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ ప్రకటన అనంతరం తెలంగాణ రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితులను వారికి వివరించారు. తన ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే ఇంటికి వెళ్లి ఆయనతో చర్చించారు. తన ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ఇప్పటికే రాష్ట్ర నాయకులను ఏటతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్న రేవంత్.. జాతీయ స్థాయిలో నేతలతో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

కాగా, ఈ నెల 7న రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తొలుత ఉదయం 10 గంటలకు పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తారు. అనంతరం నాంపల్లిలోని దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు గాంధీ భవన్ లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం గాంధీ భవన్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు కీలక నేతలు రానున్నట్లు తెలుస్తోంది.

సెల్ఫీ దిగుతూ ముగ్గురు బాలికలు మృతి



నిర్మల్ జిల్లా ,జులై 5: నిర్మల్ జిల్లా తనూర్ మండలం సింగన్ గావ్ గ్రామంలో విషాదం నెలకొంది. ఆదివారం సాయంత్రం సెల్ఫీ దిగుతూ కాల్వలోని నీటిలో పడి ముగ్గురు బాలికలు మృతి చెందారు. బాలికల మృతదేహాల కోసం స్థానికులు విస్తృతంగా గాలించగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు సునీత(16), వైశాలి(14), అంజలి(14)గా పోలీసులు గుర్తించారు. వీరిలో సునీత , వైశాలి అక్కాచెల్లెలు కాగా అంజలి సమీప బంధువు.

చిన్నారులను అనాథలుగా చేసిన కరోనా.. ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు

హైదరాబాద్ , జులై 5:కరోనా మహమ్మారి కుటుంబాలకు కుటుంబాలనే చిన్నాభిన్నం చేసింది. ఇప్పటికే వైరస్ ధాటికి అనేక కుటుంబాలు తమవారిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్నాయి. కరోనా రక్కసి కుటుంబాలను కబలిస్తున్న తీరు గుండెల్ని బరువెక్కిస్తోంది. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులను పొట్టనపెట్టుకుంటున్న మహమ్మారి.. చిన్నారుల్ని అనాథలుగా మార్చేస్తోంది. నా అన్నవారు లేక పిల్లలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అభం శుభం తెలియ

హుజురాబాద్‌పై కమల వ్యూహం?

హైదరాబాద్ , జులై 5:హుజూరాబాద్ ఉపఎన్నికపై బీజేపీ వేగం పెంచింది. హుజూరాబాద్‌లో గెలుపే లక్ష్యంగా కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ తరుగ్ చుగ్, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్వంలో హుజూరాబాద్ బీజేపీ ఇంఛార్జ్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తరుగ్ చుగ్ హుజూరాబాద్‌లో బీజేపీ స్థితిగతులను తెలుసుకున్నారు. భవిష్యత్ కార్యాచరణపై పార్టీ ఇన్‌చార్జ్‌లకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ? హుజూరాబాద్ ఉప ఎన్నికలో విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ కుట్రలన్నింటినీ ఎదుర్కొంటామని తెలిపారు. ఈటల రాజేందర్ గెలుపునకు కృషి చేయాలని హుజూరాబాద్ ఇన్‌ఛార్జి, మండల ఇన్‌ఛార్జులకు ఆయన సూచించారు. గెలుపుకోసం టీఆర్ఎస్ పార్టీ నేతలు కుట్ర పూరితంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టయినా సరే హుజూరాబాద్‌లో గెలవాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

కాగా, సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రఘునందనరావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణతో పాటు పలువురు పాల్గొన్నారు

బండి సంజయ్‌పై మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ , జులై 5:తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం కొనసాగుతున్నప్పటికీ కేంద్ర సర్కారు పట్టించుకోవట్లేదని మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. నదీ జలాలను న్యాయంగా వాడుకోవాలని ఇప్పటికే ఏపీ సీఎం జగన్ తెలంగాణ సీఎం కేసీఆర్ చెప్పారని ఆయన అన్నారు. కృష్ణా నదిపై గత అనుమతులతోనే ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. అయితే తెలంగాణ హక్కులను కేంద్ర సర్కారుకి అప్పజెప్పాలన్నట్లుగా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. బండి సంజయ్‌కి ఆ జలాలపై అవగాహన లేదని చెప్పారు. రాజకీయాలు మాని ప్రభుత్వ చర్యలకు మద్దతు పలికి కలిసి రావాలని ప్రతిపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు.

గత తెలంగాణ పాలకులకు ఆయా ప్రాజెక్టులపై అవగాహన లేక ఎన్నో ఏళ్లుగా ఆంధ్రాకు లాభం చేకూర్చారని ఆయన చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వం వచ్చాకే ప్రాజెక్టుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. జగన్‌కి నీళ్ల విషయంలో స్పష్టత అవసరమని కేసీఆర్ చెప్పారని ఆయన అన్నారు. నదీ జలాల వృథా నీటిని పద్ధతిగా వాడుకుందామని అన్నారని చెప్పారు.

వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎందే..

-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

జనగామ, జూలై 5 : సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లో కొత్తగా డీసీసీబీ బ్రాంచ్‌లను చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. మహిళా సంఘాలకు రూ.5 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఎర్రబెల్లి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. నాడు వ్యవసాయాన్ని దండుగ అన్నా పాలకులకు నేడు వ్యవసాయం పండుగ అని నిరూపించిన మహాత్ముడు కేసీఆర్ అని కొనియాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రానున్న రోజుల్లో మరో కోనసీమగా మారుతుందన్నారు. ఒకప్పుడు కరువు తాండవించిన జనగామ ప్రాంతం ఇప్పుడు సస్యశ్యామలం అయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగుకు స్వర్ణయుగం వచ్చిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ రుణం అందించాలని డీసీసీ బ్యాంక్ పాలకవర్గం, అధికారులను ఆదేశించారు. పాలకుర్తి, కొడకండ్లలో బ్యాంక్ సేవలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. వ్యాపారులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. పల్లె, పట్టణ ప్రగతితో ఊళ్లకు కొత్తందం వచ్చిందన్నారు. ప్రతి గ్రామం పచ్చదనంతో పరిఢవిల్లాలన్నారు.అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్లు బొబ్బల అశోక్‌రెడ్డి, గోనె మైసిరెడ్డి, కారుపోతుల వేణు, సర్పంచ్‌లు వీరమనేని యాకాంతారావు, పసునూరి మధుసూదన్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, ఎంపీపీ జ్యోతి, గాంధీనాయక్, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, రైతు బంధు సమితి బాధ్యుడు సిందె రామోజీ, డీసీవో కిరణ్ కుమార్, నాబార్డు డీడీఎం చంద్రశేఖర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరెడ్డి, వర్రె వెంకన్న, ఏపీడీ ఎండీ నూరొద్దీన్, సీఈవో సత్యనారాయణరెడ్డి, ఏపీఎం రమణాచారి, ఎంపీటీసీలు కుందూ రు విజయలక్ష్మి, అందె యాకయ్య, నజీర్, వెంకటేశ్వర్ రావు, సోమ రాములు తదితరులు పాల్గొన్నారు

ఇక తెరుచుకోనున్న కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజ్‌లు!

పట్నా, జులై 5: : కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తి తగ్గుముఖం పట్టడంతో కొవిడ్-19 లాక్‌డౌన్‌లు, నియంత్రణలకు బిహార్ భారీ సడలింపులు ప్రకటించింది. రాష్ట్రంలో కరోనా పరిస్థితిని సమీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పలు నిర్ణయాలు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను యాభై శాతం సిబ్బందితో తెరిచేందుకు అనుమతించారు. కార్యాలయాల్లోకి వ్యాక్సినేషన్ పూర్తయిన పౌరులనే అనుమతిస్తారు.ఇక స్కూళ్లు, కాలేజీలను తెరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సీఎం స్పష్టం చేశారు.50 శాతం విద్యార్థుల హాజరుతో పదకొండు, పన్నెండో తరగతులను తిరిగి ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. 18 ఏండ్లు పైబడిన విద్యార్థులకు వ్యాక్సినేషన్ పూర్తిచేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని సీఎం వెల్లడించారు. యాభై శాతం సీటింగ్ సామర్థ్యంతో రెస్టారెంట్లు, భోజనశాలలను తెరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. కరోనా కట్టడికి బిహార్ ప్రభుత్వం తొలిగా మే 5న రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ లాక్‌డౌన్ ప్రకటించింది. ఇక కరోనా కేసులు తగ్గుతుండటంతో లాక్‌డౌన్ నియంత్రణలకు సీఎం నితీష్ కుమార్‌లో జూన్‌లో సడలింపులు ప్రకటించారు.

సిరిసిల్లపై వరాల జల్లు

-రైతుబీమా మాదిరిగానే నేతన్నలకూ బీమా
మరమగ్గాల ఆధునీకరణ, కార్మికుల జీవన ప్రమాణాలకు ప్రత్యేక ప్రణాళికలు
మూలవాగు, మానేరు వాగుపై మరో 12 చెక్‌డ్యాంల మంజూరు
పద్మశాలీ భవన్ నిర్మాణానికి 5 కోట్లు
శ్రీమరో విడుతలో జిల్లాకు మెడికల్ కళాశాల
జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఆదేశాలు
అప్పర్ మానేరు ఆధునీకరణకు 50 కోట్లు మంజూరు
సిరిసిల్ల మార్కెట్ యార్డు వరకు డబుల్ రోడ్డుకు అనుమతి
నర్సింగ్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు..విద్యార్థులకు ?స్టైఫండ్ పెంపు
మానేరు వెంట పర్యాటక కేంద్రం ఏర్పాటుకు ఆదేశం
అతి త్వరలోనే కాళేశ్వరం ప్యాకేజీ 9 పూర్తికి చర్యలు..
తద్వారా మూడు లక్షల ఆయకట్టు
రాజన్న ఆలయ అభివృద్ధికి మరిన్ని చర్యలు

రాజన్న సిరిసిల్ల, జులై 5: (నేటినిజం ప్రతినిధి): కార్మిక, ధార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. ఆదివారం జిల్లాలో డబుల్ బెడ్రూం ఇండ్లు, ఐటీఐఆర్, నర్సింగ్ కాలేజీ, మార్కెట్‌యార్డు, సమీకృత కలెక్టరేట్‌కు ప్రారంభోత్సవం చేసిన ఆయన, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మంత్రి కేటీఆర్ అడిగిన ప్రతిపాదనలే కాకుండా అదనంగా పలు హామీలు ఇచ్చారు. ఇదే సమయంలో ఈ గడ్డపై నుంచి కొత్తగా పలు పథకాలు ప్రకటించారు. ముఖ్యంగా రైతుబీమా మాదిరిగానే నేతన్నలకు బీమా సౌకర్యం, మానేరు, మూలవాగులపై కొత్తగా మరో 12 చెక్‌డ్యాంలకు అనుమతి, జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు, రెండో విడుతలో మెడికల్ కళాశాల, అప్పర్‌మానేరు ఆధునీకరణ, సిరిసిల్లలో మార్కెట్ యార్డు వరకు డబుల్ రోడ్డు మంజూరు వంటి కీలకమైన హామీలు ఇచ్చారు. వీటితోపాటు రాజన్న ధార్మిక క్షేత్ర విశిష్టతను పెంచడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి, ఆనాడు ఉద్యమ కాలంలో రాజన్న పేరుతో 'రాజనో.. రాజన' అంటూ పాట పాడి అందరినీ అకట్టుకున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాపై సీఎం కేసీఆర్ కీలక వరాలు ప్రకటించారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన ఆయన, నూతన కలెక్టరేట్ కేంద్రంగా కార్మిక, ధార్మిక క్షేత్రాలకు అనేక హామీలు ఇచ్చారు. గంట పాటు సాగిన ఆయన ప్రసంగంలో అనేక విషయాలు ప్రస్తావించారు. ఇంకా ఏమన్నారంటే..

శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..

"రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్న.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిరిసిల్లలో జిల్లా పాలనకు సంబంధించిన ఇంత అద్భుతమైన ముఖ్యకార్యాలయం కలెక్టరేట్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నా.. తెలంగాణ ఏర్పడక ముందు ఎన్నో రకాల వాద ప్రతివాదాలు జరిగాయి. మీకు ఏదీ చేతగాదు అనే దుర్మార్గపూరిత వాదన కూడా విన్నం, ఖండించినం, బాధకూడా పడ్డాం. తెలంగాణ ముద్దు బిడ్డ.. రాష్ట్రంలో కడుతున్న కలెక్టరేట్లకు అన్నింటికీ మన నెత్తురు, తెలంగాణ బిడ్డ.. ఆర్కిటెక్ట్ ఉషారెడ్డి. ఇంత మంచి బిల్డింగ్ తెలంగాణ వాళ్లు కట్టగలరా? అనేదానికి సమాధానంగా కలెక్టరేట్లకు డిజైన్ చేసింది మన ఉషారెడ్డి అయితే, ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి కట్టి చూపించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి ముగ్గురు కూడా తెలంగాణ వాళ్లే. దటీజ్ ఆల్సో తెలంగాణ టాలెంట్.." అని మంత్రితో పాటు అధికారులపై సీఎం కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. 'కాంట్రాక్టర్లకు, ఏజెన్సీలకు శ్రమ చేసిన కూలీలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..' అని ముఖ్యమంత్రి అన్నారు.

నేతన్నలకు బీమా

ఉద్యమ కాలంలో సిరిసిల్లలో ప్రతి రోజూ నేతన్నల ఆత్మహత్యలు జరిగేవని, వాటిని శాశ్వతంగా దూరం చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బతుకునివ్వాలన్న లక్ష్యంతో బతుకమ్మ చీరల ఆర్డర్ ఇస్తున్నామని, అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా 50 శాతం సబ్సిడీపై నూలు రంగులు ఇస్తున్నామని చెప్పారు. కార్మికుల వేతనాలు పెరిగేందుకు కేటీఆర్ కూడా పలు చర్యలు తీసుకుంటున్నారని, అయితే ఇవి తాత్కాలిక రిలీఫ్‌ను మాత్రమే ఇస్తాయని, ఇంకా చేయాల్సి ఉందని తెలిపారు. కార్మికుల జీవన ప్రమాణాల పెంపునకు.. త్వరలోనే కార్పస్ ఫండ్ వంటివి ఏర్పాటు చేయడమేకాకుండా.. ఒక బృహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తామని వెల్లడించారు. అంతేకాదు కార్మికుల కష్టాలను ఉద్యమకాలంలో స్వయంగా చూశానని, ఏదేని కారణాల వల్ల కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబం అనాథ కావద్దన్నారు. అందుకే, కార్మికక్షేత్రం గడ్డపై ఒక విషయాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నానని చెబుతూనే.. రైతుబీమా పథకం మాదిరిగానే నేతన్నలకు బీమా పథకాన్ని అమల్లోకి తెస్తామని స్పష్టం చేశారు. రైతుబీమా ద్వారా ఎలాగైతే పరిహారం అందుతుందో.. అదే మాదిరిగా ఈ పథకం రూపకల్పన ఉంటుందని చెప్పడంతో సభలో ఒక్కసారిగా చప్పట్లు మారుమోగాయి. అయితే, కొంత మంది రాజకీయ నాయకులు బతుకు కోసం ఇస్తున్న బతుకమ్మ చీరల ఆర్డర్లపై పిచ్చి కామెంట్లు చేస్తున్నారని, చీరల విషయంలోనూ నీచ రాజకీయాలు చేస్తున్నారని, ఈ తరహా విధానంలో మార్పులు రావాలని చెప్పారు. వీటితోపాటు పద్మశాలీ భవనానికి మంత్రి కేటీఆర్ ఐదెకరాల స్థలం కేటాయించడంతోపాటు ఈరోజు తన చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారని, భవనాన్ని అన్ని వసతులతో నిర్మించేందుకు రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించడంతో మరోసారి.. చప్పట్లు మారుమోగాయి.

మరో 12 చెక్ డ్యాంలు మంజూరు

సభాధ్యక్షత వహించిన మంత్రి కేటీఆర్ ముందుగా మాట్లాడుతూ.. మూలవాగు, మానే రు వాగును సజీవ జల దృశ్యాలుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని చెబుతూనే.. ఇప్పటికే ఈ రెండు వాగులపై 24 చెక్‌డ్యాంల నిర్మాణాలకు అనుమతి ఇచ్చారని, ఆ పనులు నడుస్తున్నాయని చెప్పారు. అయితే.. ఇటీవల అధికారులతో జరిపిన సమీక్షలో ఈ రెండు వాగులపై మరో 12 చెక్‌డ్యాంలు నిర్మించడం ద్వారా మరిన్ని ఫలితాలు ఉంటాయని తెలిపారని, అందుకే 12 చెక్ డ్యాంలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ముందు ప్రతిపాదన పెట్టారు. ఆ మేరకు.. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టేందుకు ప్రయత్నాలు చేయాలని చెబుతూనే.. మంత్రి కేటీఆర్ అడిగినట్లు 12 చెక్‌డ్యాంలను వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు

జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు అనుమతి, అలాగే మెడికల్ కళాశాల ఇవ్వాలని మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి.. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కళాశాల కూడా ఇస్తామని, అయి తే అది ఇప్పుడు కాదని రెండో విడుతలో తప్పకుండా ఇస్తామని హామీ ఇవ్వడంతో.. కరతాళ ధ్వ నులతో సభ మారుమోగింది. సిరిసిల్లలో నర్సింగ్ కళాశాలను అద్భుతంగా నిర్మించారని, ఈ కళాశాలను మోడల్‌గా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

అప్పర్ మానేరుకు రూ.50 కోట్లు

అప్పర్ మానేరు ప్రాజెక్టు చరిత్రలో ఇప్పటి వరకు జూన్‌లో సాగుకోసం నీళ్లు ఇవ్వలేదని, అయితే కాళేశ్వరం నీళ్లు రావడంతో ఈసారి ఇస్తున్నామని మంత్రి కేటీఆర్ వివరించారు. ఇదే సమయంలో ఎగువమానేరు నిత్యం నీటితో కళకళలాడేలా ఉండేందుకు కాళేశ్వరం నుంచి, అలాగే మధ్యమానేరు నుంచి ఎగువమానేరు నీళ్లు నింపడానికి అన్ని పనులు జరుగుతున్న నేపథ్యంలో అప్పర్ మానేరు ప్రాజెక్టుతోపాటు కాలువలను ఆధునీకరించాలని, ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరించేందుకు కావాల్సిన పనులు చేపట్టి.. ఆయకట్టు మొత్తానికి నీళ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, సిరిసిల్ల పరిధిలో కొత్తగా నిర్మించిన మార్కెట్ యార్డు వరకు డబుల్‌రోడ్డు మంజూరు చేస్తున్నట్లు ప్రటించారు.

పర్యాటక కేంద్రం ఏర్పాటుకు ఆదేశాలు

కాళేశ్వరం జలాలతో ఎగుమానేరు నుంచి శ్రీ రాజరాజేశ్వర జలాశయం వరకు మానేరు జీవనదిలా ఉంటుందని, అలాగే అన్నపూర్ణ రిజర్వాయర్ అందాలను దృష్టిలో పెట్టుకొని.. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందిస్తూ.. ఇప్పటికే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లుగా వివరించారు. రాజరాజేశ్వర జలాశయం పరిధిలో 243 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే, అన్నపూర్ణ రిజర్వాయర్ పరిధిలో 240 ఎకరాలు ఉందని, అంతేకాకుండా అన్నపూర్ణ రిజర్వాయర్ మధ్యలో 40 ఎకరాల ఐలాండ్ ఉందని తెలిపారు. ఈ రెండు ప్రాంతాలను టూరిజం కేంద్రాలుగా మార్చేందుకు స్పెషల్ ఫండ్ మంజూరు చేస్తామని ప్రకటించారు. ఇందుకోసం అతి త్వరలోనే అన్నపూర్ణ రిజర్వాయర్ పరిధిలోకి రానున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

అదనంగా మూడు లక్షల ఎకరాలు

ఒకనాడు కరువు తప్ప గుక్కెడు నీళ్లు లేని రాజన్న సిరిసిల్ల ప్రాంతం ఈరోజు ఒక వాటర్ హబ్‌గా మారిందని, ఈ విషయం తాను చెప్పడమేకాదు.. జిల్లా ప్రజల ముందు సాక్షాత్కరిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మిడ్‌మానేరు నుంచి లిఫ్ట్ చేసి మల్కపేట రిజర్వాయర్‌లో పోసి వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలకు నీళ్లు అందించడమే కాకుండా అక్కడి నుంచి చిన్న చిన్న లిఫ్ట్‌లు పెట్టుకుని ఎత్తయిన ప్రాంతాలకు అందిస్తూ చివరికి అప్పర్ మానేరును నింపే ప్రొవిజన్ అందులో పెట్టామని చెప్పారు. దీనికి రూ.130 కోట్లు మంజూరు చేశామని, ఆ పనులు ఎంత వరకు వచ్చాయో అధికారులతో రివ్యూ చేస్తానని తెలిపారు. రెండు నెలల్లో దీనిని పూర్తి చేస్తామని, తద్వారా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో మూడు లక్షల ఎకరాల ఆయకట్టు ఏర్పడుతుందని చెప్పారు. భూగర్భ జలాలు పెరగడమే కాకుండా అద్భుతమైన నీటి పారకం వస్తుందని, ఇదొక కాశ్మీర ఖండం అవుతుందని, ఇవన్నీ జరుగుతాయని స్పష్టం చేశారు.

రాజన్న క్షేత్ర అభివృద్ధిపై మరింత శ్రద్ధ

రాజన్న క్షేత్ర అభివృద్ధిపై మరింత దృష్టిపెడుతామని చెపుతూనే.. రాజన్న కేత్ర విశిష్టతను వివరించారు. ఇప్పటికే దాదాపు 37 ఎకరాల స్థలం తీసుకొని.. పనులు జరుగుతున్నాయని, అలాగే అథారిటీ ఏర్పాటు చేసుకొని పనులు చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో మరింత దృష్టి పెడుతామని చెప్పిన ముఖ్యమంత్రి, రాజన్న దేవాలయం అ త్యంత శక్తిమైంతమందని పేర్కొన్నారు. అందుకే తెలంగాణలో ఆ దేవుడి పేరుతో రాజయ్య అంటూ అనేక మందికి పేరు పెడుతారని చెప్పారు. అంతేకాదు.. తెలంగాణ ఉద్యమ సమయంలో.. రాజన్న ఓ రాజన్న' అంటూ ఉన్న పాటను గుర్తుచేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

9 గ్రాండ్ అవార్డులు మరియు 8 ప్రత్యేక అవార్డులను గెలుచుకున్న టీమ్ ఇండియా 2021

న్యూఢిల్లీ, జులై 5:రెజెనెరాన్ ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ (ఐఎస్ఈఎఫ్) లో టీమ్ ఇండియా 2021 9 గ్రాండ్ అవార్డులు మరియు 8 ప్రత్యేక అవార్డులను గెలుచుకుంది. శాస్త్ర సాంకేతికరంగాల్లో చేసిన వినూత్న ఆవిష్కరణలకు గుర్తింపుగా టీమ్ ఇండియా 2021కు ఈ అవార్డులు లభించాయి. జీవరాశులపై జీవం లేని వస్తువుల వల్ల కలిగే ఒత్తిడి, వైద్యులు కానివారు కూడా ఉపయోగించి ఊపిరితిత్తుల పనితీరును తెలుసుకోవడానికి దోహదపడే రియాలిటీ స్మార్ట్ స్టెతస్కోప్ రూపకల్పన లాంటి ఆవిష్కరణలతో గెల్చుకున్న భారత బృందం లోని యువ విద్యార్థులు దేశానికి గుర్తింపు తీసుకుని వచ్చారు.

రెజెనెరాన్ ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ (ఐఎస్ఈఎఫ్) లో పాల్గొన్న భారత బృంద స భ్యులను కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ అభినందించారు. వర్చువల్ విధానంలో రెజెనెరాన్ ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ లో బహుమతులను గెల్చుకున్న 26 మంది సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో 64 దేశాలు, ప్రాంతాలకు చెందిన 1833 మందితో భారత బృందం పోటీ పడింది. ఈ పోటీలో దేశానికి 17 అవార్డులు లభించాయి.

సృజనాత్మకతతో జ్ఞానం మరింత పెరుగుతుందని ఈ సందర్భంగా ప్రొఫెసర్ అశుతోష్ శర్మ అన్నారు.సృజనాత్మకంగా ఆలోచించి నూతన వినూత్న ఆవిష్కరణల సాధనకు కృషి చేస్తే విజయం వరిస్తుందని ఆయన అన్నారు. విజేతలను అభినందించిన అశుతోష్ శర్మ వారు సాగించిన పరిశోధనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బృంద సభ్యులు రూపొందించిన పరికరాల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఎన్‌సిఎస్‌టిసి హెడ్ డాక్టర్ ప్రవీణ్ అరోరా, భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సైంటిస్ట్ ఎఫ్ సుజిత్ బెనర్జీ పాల్గొన్నారు.

ఐరిస్ ఫెయిర్ డైరెక్టర్ మరియు ఎక్స్‌టెంప్లర్ ఎడ్యుకేషన్ లింకర్స్ ఫౌండేషన్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీమతి షరోన్ ఇ. కుమార్ మాట్లాడుతూ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఐరిస్ ఫెయిర్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐరిస్ ఫెయిర్ లో సాధించిన విజయాలు యువతకు స్ఫూర్తి కలిగిస్తాయని వారు తమ అనుభవాల ద్వారా శాస్త్రీయ రంగ అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు.

ఈ ఏడాది వర్చువల్ విధానంలో జరిగిన ఐరిస్ నేషనల్ ఫెయిర్ లో 65,000 మందికి పైగా విద్యార్థులు, విజ్ఞాన ఔత్సాహికులు పాల్గొన్నారు. 21 తరగతుల్లో వివిధ ంశాలపై రూపొందిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. టీమ్ ఇండియా 2021ని ఎంపిక చేయడానికి ఈ ప్రాజెక్టులను లోతుగా పరిశీలించారు. విజేతలుగా నిలిచి టీమ్ ఇండియా 2021 సభ్యులుగా ఎంపిక అయిన వారి ప్రతిభాపాటవాలను ఐరిస్ సైంటిఫిక్ రివ్యూ కమిటీ సభ్యులు మరింత మెరుగు పరచి వారిని రెజెనెరాన్ ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ పోటీలో పాల్గొడానికి సిద్ధం చేశారు.

కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ సహకారంతోబ్రాడ్‌కామ్ సమకూర్చిన నిధులతో ఎక్స్‌టెంప్లర్ ఎడ్యుకేషన్ లింకర్స్ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. 10 నుంచి 17 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారత విద్యార్థులు దీనిలో దరఖాస్తుల ఆహ్వానాలకు ప్రతిస్పందిస్తూ పాల్గొనవచ్చును.

నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ నిర్వహించే సైన్స్ ఫెయిర్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ నిర్వహించే జవహర్‌లాల్ నెహ్రూ సైన్స్ ఫెయిర్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) సైన్స్ ఎగ్జిబిషన్,ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్స్పైర్డ్ రీసెర్చ్ అవార్డుల కార్యక్రమాలకు కొనసాగింపుగా ఐరిస్ నేషనల్ ఫెయిర్ ను నిర్వహించడం జరుగుతున్నది.

అంతర్జాతీయ ప్రదర్శనల్లో భారతదేశం తరఫున అత్యుత్తమ ప్రాజెక్టులు ప్రదర్శితమయ్యేలా చూడడానికి ప్రదర్శనల్లో విజేతలుగా నిలిచే విద్యార్థులు ఐరిస్ నేషనల్ ఫెయిర్ లో పాల్గొంటారు. జాతీయ స్థాయి ప్రదర్శనల్లో విజేతలుగా నిలిచే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి వారి ప్రాజెక్టులను మరింత మెరుగుపరచి వాటిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి నిపుణులు సహాయ సహకారాలను అందించడం జరుగుతుంది. దీని తరువాత ఒకో ప్రదర్శన నుంచి అయిదు ప్రాజెక్టులను ఎంపిక చేసి వాటిని ఐరిస్ జాతీయ ప్రదర్శనలో ప్రదర్శిస్తారు. ఎంపికలో 70: 30 విధానాన్ని అమలు చేస్తుంటారు. బహిరంగ పోటీ ద్వారా 70 శాతం విద్యార్థులను మిగిలిన 30 శాతం మంది విద్యార్థులను ప్రదర్శనల నుంచి ఎంపిక చేస్తారు.

స్వచ్ఛ తెలంగాణ సీఎం క

జునోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉందాం

(06 జూలై 'ప్రపంచ జునోసిస్ దినం' సందర్భంగా)

కరోనా వైరస్ పుట్టిల్లు అయిన చైనాలోకి వూహాన్ నగరంలో గబ్బిలాల నుంచి మనిషికి సంక్రమించిన మహమ్మారితో కోవిడ్-19 వ్యాధి ప్రపంచవ్యాప్తంగా మానవాళిని భయకంపితం చేయడం మనకు తెలుసు. కరోనా లేదా సార్స్‌కోవి-2తో లాంటి మహమ్మారి విపత్తుతో పాటు కుక్క కాటు నుంచి సంక్రమించే రాబిస్, ఎలుకలు/ఈగల (రొడెంట్ ఫ్లియ) నుంచి సంక్రమించే బాక్టీరియాతో ప్లేగ్ వ్యాధి లాంటి అనేక రోగాలు జంతువుల నుంచి మానవాళికి వైరస్, బాక్టీరియా, ఫంగస్, పరాన్నజీవుల రూపంలో సంక్రమిస్తున్నాయి. ఇలాంటి జంతువుల నుంచి మానవులకు లేదా మానవుల నుంచి జంతువులకు సోకే వ్యాధులను 'జునోటిక్ వ్యాధులు' అంటాం. జునోసిస్ వ్యాధులను 1880లో రుడాల్ఫ్ విర్చవ్ గుర్తించారు. 1959లో ఐరాసలోని డబ్ల్యూహెచ్‌ఓ జునోటిక్ వ్యాధులను నిర్వచించింది. గృహంలో పెంచుకునే సాదు జంతువులైన పశువులు/మేకలు/గొర్రెలు/బర్రెలు/కోళ్లు/బాతులు, వన్య వేట జంతువులు, పరిశోధనలకు వాడుకునే జంతువుల నుంచి జునోటిక్ వ్యాధులు మనుషులకు సోకుతాయి. ముఖ్యమైన జునోటిక్ వ్యాధుల్లో ఇన్ఫ్లుయెంజా, వెస్ట్ నైల్, ఆంత్రాక్స్, బొవైన్ టిబి, సాల్మనెలోసిస్, ప్లేగ్, సార్స్‌కోవి/మెర్స్‌కోవి, రాబిస్, హెచ్ఐవి-ఏయిడ్స్, ఎబోలా వైరస్, డెంగ్యూ, ఎన్సిఫలైటిస్,హెపటైటిస్-ఈ, మలేరియా,స్వైన్ ఫ్లూ, బ్రూసెల్లోసిస్, లైమ్ రోగం లాంటివి అనేకం వస్తాయి. సాధారణంగా సకశేరుకాల (వర్టిబ్రేట్స్) నుంచి మానవులకు సోకే వ్యాధులే అతి ప్రధానమైన జునోటిక్ రోగాలుగా గుర్తించబడుతున్నవి.

ప్రపంచదేశాల్లో 66 శాతం వ్యాధులు జునోటిక్ వర్గంలోకి వస్తాయి. దాదాపు 200 రకాల జునోటిక్ వ్యాధులు గుర్తించ బడినాయి. ఈ వ్యాధులతో ప్రతి ఏటా దాదాపు బిలియన్ కేసులు, మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయని తెలుస్తున్నది. జంతువుల మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు, జంతువులు కొరికిన పండ్లు, గాలి పీల్చడం, జంతు స్పర్శ, సాదు జంతువులతో సహజీవనం చేయడం, దోమ కాటు, ఈగలు లాంటి మాధ్యమ జంతువుల నుంచి వ్యాధులు మానవులకు సంక్రమిస్తాయి. దోమలు, ఈగల నుంచి (వెక్టర్-బోర్న్) సంక్రమించే జునోటిక్ వ్యాధుల వల్ల ప్రాణాపాయం అధికంగా ఉంటుంది. జంతువుల లాలాజలం, రక్తం, మూత్రం, మలం లాంటివి తాకడంతో జునోటిక్ వ్యాధులు మానవులకు సోకుతాయి. అపరిశుభ్ర నీరు వాడినపుడు కూడా జునోటిక్ రోగాలు సంక్రమిస్తాయి. గర్భిణి స్త్రీలు, ఐదేండ్ల లోపు పిల్లలు, దీర్ఘకాలిక రోగులు, వయోవృద్ధులు, రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు, కాన్సర్ రోగులకు జునోటిక్ వ్యాధులు ప్రాణాంతకం కూడా కావచ్చని గమనించాలి.

భారత్‌లో జువోటిక్ వ్యాధులు:

ఇండియాలో 75 శాతం కేసులే కాకుండా మరణాలు కూడా జునోటిక్ వ్యాధులతో జరుగుతున్నాయి. 1898లో 120 లక్షల మంది ప్లేగ్‌తో మరణించడం జరిగింది. ప్రతి ఏట దాదాపు 20,000 మరణాలు కుక్క కాటుతో (రాబిస్) జరుగుతున్నాయి. ఏడాదికి 17 లక్షల ప్రజలు పలు రకాల జంతువుల కాటుకు లోనవుతున్నారు. దేశంలోని 80 శాతం గ్రామీణుల జీవితాలు సాదు జంతువులతో సమీప బంధాన్ని కలిగి ఉంటారు. బొవైన్ టిబి, ఆంత్రాక్స్, బాక్టీరియా సంబంధ వ్యాధులు, రాబిక్, బ్రుసెల్లోసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్, ప్లేగ్, నీపా లాంటి అనేక జునోటిక్ వ్యాధులు సంక్రమిస్తున్నాయి. అధిక జనాభా, పేదరికం, అవగాహనాలేమి, నిరక్షరాస్యత, వైద్య ఆరోగ్య వసతుల లేమి, అందరికి టీకాలు వేయకపోవడం, పరిసరాల అపరిశుభ్రత, జంతువులతో నిర్లక్ష్యంగా సహజీవనం చేయడం, వ్యక్తిగత అపరిశుభ్రత లాంటి కారణాలతో భారతదేశం జునోటిక్ వ్యాధుల కేంద్రంగా పరిణమించింది. అలోపతి వైద్యులు, వెటర్నరీ వైద్యులు, అంటువ్యాధుల నిపుణుల మధ్య సమన్వయంతోనే జునోటిక్ వ్యాధుల కట్టడి జరుగుతుందని తెలుసుకోవాలి. చేతులను తరుచుగా శుభ్రం చేయకపోవడం, దోమ తెరలు లేదా రిపలెంట్స్ వాడడం, ఆహారాన్ని కలుషితం కాకుండా చూడడం, జంతువులను తాకకుండా ఉండడం లేదా తాకిన పిదప చేతులు శుభ్రం చేసుకోవడం, జంతువుల గోళ్లతో గాయం కాకుండా జాగ్రత్తగా ఉండడం, సాదు జంతువులకు టీకా వేయించడం, వెటర్నరీ వైద్యులతో జంతువులకు చికిత్స చేయించడం, జంతువులను తాకే సందర్భంలో గ్లౌజ్‌లను వాడడం, జంతువులు తిరిగే పరిసర ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, వన్యప్రాణుల పట్ల జాగ్రత్తగా ఉండడం లాంటి పలు చర్యలు జునోటిక్ వ్యాధులు సోకకుండా అడ్డుకుంటాయి. సమస్త ప్రజానీకం జంతు సంబంధ వ్యాధి వ్యాప్తి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకుంట ఆరోగ్యకర కుటుంబాలను నిర్మించుకుందాం.

తీసుకోవలసిన జాగ్రత్తలు:

చేతులను తరుచుగా శుభ్రం చేయకపోవడం, దోమ తెరలు లేదా రిపలెంట్స్ వాడడం, ఆహారాన్ని కలుషితం కాకుండా చూడడం, జంతువులను తాకకుండా ఉండడం లేదా తాకిన పిదప చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం, జంతువుల గోళ్లతో గాయం కాకుండా జాగ్రత్తగా ఉండడం, సాదు జంతువులకు టీకా వేయించడం, వెటర్నరీ వైద్యులతో జంతువులకు చికిత్స చేయించడం, జంతువులను తాకే సందర్భంలో గ్లౌజ్‌లను వాడడం, జంతువులు తిరిగే పరిసర ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, వన్యప్రాణుల పట్ల జాగ్రత్తగా ఉండడం లాంటి పలు చర్యలు జునోటిక్ వ్యాధులు సోకకుండా అడ్డుకుంటాయి. సమస్త ప్రజానీకం జంతు సంబంధ వ్యాధి వ్యాప్తి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకుంట ఆరోగ్యకర కుటుంబాలను నిర్మించుకోవాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వలస వెళ్లిన రైతులు తిరిగి వచ్చారు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్, జులై 5:: రాష్ట్రంలో ఉపాధిలేక నాడు వలస వెళ్లిన వారు నేడు తిరిగి వస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లాలోని భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో రైతు వేదిక ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లడారు. ఒకప్పుడు వ్యవసాయం వల్లే అంతా బతికారని, తర్వాత వ్యవసాయంలో నష్టాలు రావడం, కరెంటు, నీళ్లు లేక రైతులు వ్యవసాయం వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. ఇప్పుడు 24 గంటల కరెంటు, సాగునీటి రాకతో వలసపోయిన రైతులు తిరిగివచ్చారని మంత్రి తెలిపారు.

వ్యవసాయ కూలీలు సైతం మంచి కూలీ పొందుతున్నారు. తాటిపర్తి గ్రామానికి సమీపంలోనే కరివెన రిజర్వాయర్ ఉందని.. దాన్ని అద్భుత పర్యాటక ప్రాంతం చేస్తామన్నారు. పర్యాటకులు సులభంగా చేరుకునేందుకు కరివెనకు మంచి రోడ్ వేస్తామని తెలిపారు. మంత్రులంతా సీమ లిఫ్టుకు వ్యతిరేకంగా ఏపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామన్నారు. అక్రమ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలన్నారు.

రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణం తో నీరు పుష్కలంగా వస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

కీలక మైలురాయి : సగం జనాభాకు పూర్తయిన తొలి డోసు వ్యాక్సినేషన్!

ముంబై, జులై 5:: గతంలో కరోనా హాట్‌స్పాట్‌గా మారిన దేశ ఆర్థిక రాజధాని ముంబై కీలక మైలురాయిని చేరుకుంది. నగర జనాభాలో వ్యాక్సినేషన్‌కు అర్హత ఉన్న వారిలో సగం మంది కొవిడ్-19 వ్యాక్సిన్ తొలి డోసు తీసుకున్నారని బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) వెల్లడించింది. నగరంలో 90 లక్షల మంది 18 ఏండ్లు పైబడిన జనాభా ఉండగా 45 లక్షల మంది ఇప్పటివరకూ వ్యాక్సిన్ తొలి డోసు తీసుకున్నారని తెలిపింది. 11.5 లక్షల మంది వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్నారని స్పష్టం చేసింది.

వ్యాక్సిన్ సరఫరాల్లో అవాంతరాలు లేకుంటే వ్యాక్సినేషన్ ప్రక్రియ మరింత ముమ్మరంగా సాగేదని బీఎంసీ వర్గాలు వె?లడించాయి. నగరంలో రోజుకు లక్ష నుంచి లక్షన్నర మందికి వ్యాక్సిన్ ఇచ్చే సామర్థ్యం కార్పొరేషన్‌కు ఉందని బీఎంసీ తెలిపింది. రోజుకు సగటున దాదాపు 70,000 మందికి వ్యాక్సిన్స్ అందిస్తున్నామని వెల్లడించింది. తాము ఇదే సంఖ్యలో వ్యాక్సినేషన్ చేపడితే రెండు రోజుల్లో వ్యాక్సిన్ నిల్వలు అడుగంటుతాయని తెలిపింది. వ్యాక్సిన్ సరఫరాల్లో ఇబ్బందులు లేకుంటే ఊహించిన దానికంటే ముందే వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని చేరుకునేవారమని బీఎంసీ వర్గాలు స్పష్టం చేశాయి.

మృతురాలి కుటుంబానికి పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 5: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 15 వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుడిసె మల్లవ్వ కుటుంబాన్ని సోమవారం రోజున ×టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి× పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మనోహర్ రెడ్డి వెంట తిరుపతి, రమేష్, వాసు, మనోజ్, రత్నయ్య తదితరులు ఉన్నారు .

వానకాలం సాగు కోసం నీటి విడుదల

కామారెడ్డి, జులై 5:: వానకాలం సాగు కోసం నిజాం సాగర్ నుంచి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ..జూలైలో రైతులకు సాగు నీటిని అందించడం గొప్ప విషయమన్నారు. కాళేశ్వరం ద్వారా 1.5 టి.ఎం.సి.ల నీరు నిజాంసాగర్ లో కలపడం వలన ఇది సాధ్యమైందన్నారు. అవసరమైతే ఇంకో రెండు టీఎంసీల నీటిని ముఖ్యమంత్రి ఇస్తారన్నారు.

దేశంలో ఎక్కడ ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా మన సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి నెలా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ మంజూరు చేసి గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల వికాసానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జుక్కల్ శాసన సభ్యుల కోరిక మేరకు నిజాంసాగర్ మండలం హాసన్ పల్లి గ్రామానికి సీసీ రోడ్లు,డ్రైన్స్ నిర్మాణాలకు 20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

అంతకుముందు శాసనసభాపతి, మంత్రి హాసన్ పల్లి గ్రామంలో పల్లె ప్రగతిలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం గుల్ దస్తా గెస్ట్ హౌస్ ను పరిశీలించారు.

శాసన సభాపతి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలను మనమిప్పుడు చూస్తున్నామని, రాష్ట్రంలో కోటి 50 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించి రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.రైతాంగం నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ శోభ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి, నిజాంసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల, జులై 5: (నేటినిజం ప్రతినిధి): అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ 2వ వార్డు కౌన్సిలర్ జయ సలీమ్ ,టీఆర్ఎస్ నాయకులు ములే బుచ్చిబాబు, రేగుల రాజేశం అన్నారు. వేములవాడ విలీనమైన శాత్రాజపల్లి గ్రామానికి చెందిన నాగుల మనోహర్ కు ఎమ్మెల్యే రమేశ్ బా బు సహకారంతో బాధితుడు మనోహర్ చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ.60,000వేలు మంజూరు కాగా సోమ వారం రోజు న కౌన్సిలర్ జయ సలీమ్ టీఆర్ఎస్ నాయకులు బుచ్చిబాబు, రాజేశం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పేదలకు వాటి ఫలాలు దక్కేలా చూస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు మాట్లాడుతూ మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు అలాంటి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేశ్ బాబు కౌన్సిలర్ జయ సలీంకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం జగన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన అనిల్ కుంబ్లే..

అమరావతి, జులై 5:ఏపీ సీఎం జగన్ ను భారత్ దిగ్గజ స్పిన్ బౌలర్, మాజీ టీమిండియా హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే కలిశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జగన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ తో కరచాలనం చేసిన కుంబ్లే? ఆయనకు పుష్పగుచ్ఛాన్ని, జ్ఞాపికను అందించారు. మర్యాదపూర్వకంగానే జగన్ ను టీమిండియా మాజీ కెప్టెన్ కుంబ్లే కలిసినట్టు వైసీపీ ట్విట్టర్ ద్వారా తెలిపింది. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు, వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

బక్రీద్ పండుగ నేపథ్యంలో ఆవులను వధించకుండా జాగ్రత్త వహించండి..!

-కొత్తపల్లి ఇమాం హాఫిజ్ సలావుద్దీన్ సేవలు చిరస్మరణీయం

గ్రామీణ ఇమాంలకు జమియతుల్ హుఫ్ఫాజ్ ఉపాధ్యక్షుడు జియాఉల్లాహ్ ఖాన్ సూచన

రాజన్న సిరిసిల్ల, జులై 5: (నేటినిజం ప్రతినిధి): రాబోయే పవిత్ర బక్రీద్ మాసంలో, ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువులలో ఆవులను వధించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మస్జిద్ ఇమాంలకు జమియతుల్ హుఫ్ఫాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు హాఫిజ్ జియాఉల్లాహ్ ఖాన్ సూచించారు. సోమవారం నాకా చౌరస్తాలోని జమియతుల్ హుఫ్ఫాజ్ కార్యాలయంలో నెలవారి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సమీపంలో ఉన్నందున ముస్లింలు ఖుర్బానీ పేరిట ఆవులను వధ చేయరాదని పేర్కొన్నారు. గోవధ నిషేధ చట్టం-1977,పశువుల పట్ల క్రూరంగా ప్రవర్తన నిషేధిత చట్టం-1960 ప్రకారం ఆవులను అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి మస్జిద్ లో సేవలు అందిస్తున్న హాఫిజ్ సలావుద్దీన్ ఇటీవల తన స్వరాష్ట్రానికి పశ్చిమ బెంగాల్ వెళ్లారు. ఆదివారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మంచికి మారుపేరుగా సలావుద్దీన్ కొత్తపల్లి లొనే గాక, గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలే కాక, హిందూ సోదరులతో సైతం మంచి సత్సంబంధాలు కలిగి ఉండేవారని, 22 సంవత్సరాలుగా ఒకే గ్రామంలోని మస్జిద్ లో సేవలు అందించారని, ఆయన సేవలు

చిరస్మరణీయమన్నారు. జమియతుల్ హుఫ్ఫాజ్ దివంగత సలావుద్దీన్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. గ్రామాల్లో పని చేస్తున్న మస్జిద్ ఇమాం లు రూ.12 వేల ఆర్థిక సాయాన్ని జమియతుల్ హుఫ్ఫాజ్ బాధ్యులకు అందించారు. ఈకార్యక్రమంలో జమియతుల్ హుఫ్ఫాజ్ బాధ్యులు హాఫిజ్ సాధఖ్ అలీ, మౌజ్జమ్ హుస్సేన్ ఫైజీ, హాఫిజ్ వసిముద్దీన్, ఫరీదుద్దీన్ అంజద్, ముఫ్తి షాదాబ్ తఖీ, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, సాజిద్, వసి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఆర్థిక పుష్టి..

సిద్దిపేట, జులై 5: : రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తూ.. చేపలను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని ఆర్థిక మంత్రి హరీష్ రావు తెలిపారు. మొబైల్ ఫిష్ రిటేట్ ఔట్ లెట్ వెహికిల్స్.. మత్స్యకారులకు బాసటగా నిలుస్తాయని, దీంతో మత్స్యకారులకు ఆర్థిక పుష్టి, ప్రజలకు ఆరోగ్య పుష్టి కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని మంత్రి నివాసం వద్ద సోమవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మొబైల్ ఫిష్ ఔట్ లెట్ ? సంచార వాహనాన్ని మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. సిద్దిపేట సొసైటీ లబ్ధిదారు మహిళా మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు కాముని భాగ్యమ్మ, తదితరులకు వాహనాలను అందించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. త్వరలోనే రాష్ట్రంలోని ప్రతి పట్టణంలో చేపల సంచార వాహనాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో కూడా సంచార చేపల విక్రయ వాహనాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని మంత్రి కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో మత్య శాఖకు రూ.10 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్ ఉండేదని.. కానీ తెలంగాణ ఏర్పాటయ్యాక ప్రస్తుతం రూ.100 కోట్ల బడ్జెట్ ను కేటాయించామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మత్స్యకారుడు ఖాళీగా ఉండకుండా ఉపాధి కల్పిస్తున్నామని, మొబైల్ వెహికిల్స్ ద్వారా నాణ్యమైన చేపలను అందిస్తామని, ముఖ్యంగా మహిళలకు కూడా ఈ వాహనాలను అందజేస్తే ఎంతో ఉపయోగకరమని మంత్రి హరీశ్ వెల్లడించారు. మహిళ సంఘ సభ్యులు చేపలు విక్రయాలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించినట్లు, మత్స్యశాఖ కింద రూ. 10 లక్షల యూనిట్ లో రూ. 6 లక్షలు ప్రభుత్వమే సబ్సిడీ అందిస్తున్నదని, మిగతా రూ. 4 లక్షలు లబ్ధిదారు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.

ఆధునిక పద్ధతిలో మొబైల్ ఫిష్ రిటేల్ ఔట్ లెట్ వాహనాలు

మొబైల్ ఫిష్ రిటేల్ ఔట్ లెట్ వాహనంలో ఓవెన్, వెయింగ్ మిషన్, ఫ్యాబ్రికేట్ చేసిన గ్యాస్ స్టవ్, ట్రేలు.. ఇలా పూర్తిస్థాయిలో ఆధునిక పద్ధతిలో సామాగ్రి సమకూర్చినట్లు మంత్రి వివరించారు. మ్మహిళా మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులకు హైదరాబాదులో సంచార వాహన విక్రయాలపై శిక్షణ ఇప్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్ ను మంత్రి ఆదేశించారు. సిద్దిపేట సొసైటీకి మరో రెండు యూనిట్లు ఉన్నాయని అవసరమైన మత్స్యకార ఔత్సాహికులు ముందుకు రావాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కొండాకు బండి సంజయ్ పరామర్శ

హైదరాబాద్ , జులై 5:చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరామర్శించారు. కొండా మాతృమూర్తి ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బీజేపీ నేతలు ఆయన నివాళు అర్పించారు. బీజేపీ సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, సంగప్ప లతో తదితరులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

గో హత్యలు అరికట్టాలి- విశ్వహిందూ పరిషత్ డిమాండ్

రాజన్న సిరిసిల్ల, జులై 5: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ వ్యాప్తంగా గో హత్యలు ఎక్కువయ్యాయని సోమవారం వేములవాడ పట్టణానికి చెందిన విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ లో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేసి నిందితులపై పిడియాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల ఆరాధ్య దైవమైన గోవులను సంరక్షించి హిందువుల మనోభావాలను కాపాడాలని లేని పక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.గో హత్యలను అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు నాగుల రాముల్ గౌడ్, సరిపల్లి రాకేష్ పటేల్ ,వంశీ, శశి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానించాలి: మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ రూరల్, జులై 5:: దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కరోనా కష్టకాలంలోనూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, పింఛన్లు, సంక్షేమ పథకాలను ఆపలేదని చెప్పారు. ఒకప్పుడు కరెంటు కోసం అరిగోస పడ్డామని, ఇప్పుడు 24 గంటలు కరెంటు అందుబాటులో ఉందన్నారు. జిల్లాలోని శాయంపేటలో రైతు వేదికను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. కాళేశ్వరం, దేవాదుల నీళ్లు శాయంపేట మండలానికి వస్తున్నాయని చెప్పారు. రైతులందరికీ పెట్టుబడి సాయం కింద రైతుబంధు పంపిణీ చేశామన్నారు. వరిసాగులో వెదజల్లే పద్ధతి వల్ల చాలా లాభాలు ఉన్నాయన్నారు.

ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్రాన్ని కోరామని, ఇప్పటికీ ప్రధాని మోదీ స్పందించడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం వద్దన్నా వరి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ధాన్యం ఎందుకు కొనుగోలు చేస్తలేరని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఆయిల్‌పామ్‌కు డిమాండ్ ఉందని చెప్పారు.

పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారిపోతున్నాయని చెప్పారు. గ్రామపంచాయతీలకు ప్రతి నెల రూ.300 కోట్లకుపైగా నిధులు ఇస్తున్నామని వెల్లడించారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి అమలుచేయడం ద్వారా తెలంగాణలో విష జ్వరాలు దూరమయ్యాయని చెప్పారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com